
పెద్ద కథ ప్రారంభం

# అప్సర



వేళ్ళపల్లి వెంకటలక్ష్మీనారాయణశర్మ

సెకండవరయ్యిందంటూ గంటకొట్టాడు ప్రిన్సిపాల్ ఆఫీసు ప్యూను...అమ్మాయిల వెనకబెంచీ ఆక్రమించేందుగ్గాను లెక్చెరరు వెళ్ళకముందే క్లాసురూం గోడలు సునాయాసంగా లంఘించి తర్వాత క్లాసుకు పరుగెత్తే రోమియోలతోనూ, మిగతా స్టూడెంట్సుతోనూ కాలేజీ ఆవరణ నిండుగా వుంది.

'రూం నెంబరు 7' లో కూర్చుని లెక్చెరర్ సగంలో వదలి వెళ్ళిన లెక్క పూర్తి చేసుకుంటున్నాడు మూర్తి. మిగతా స్టూడెంట్సందరూ ఎప్పుడో వెళ్ళిపోయారు...మూర్తి కూడా పుస్తకం మూసి అంతలావుపాటి 'బాట్లీబాయ్' ఎకౌంట్సు పుస్తకాన్ని పుచ్చుకుని గది తలుపువరకూ వచ్చి 'టక్కు'న ఆగిపోయాడు ...రెండు గజాల దూరంలో ఒక అమ్మాయిల సమూహం యీ రూములోకే వచ్చే వాలులో వుంది. 'ఫక్కు'మని నవ్వారు అమ్మాయిలు. బహుశ తన బెదురును చూసేనేమో ననుకున్నాడు మూర్తి. కాళ్ళు తడబడ్డాయి. 'అనుమానం ఎందుకు? నీ బెదురుచూసే మేం నవ్వేది' అన్నట్టు, యింకేం పన్లేనట్టు నవ్వారు అమ్మాయిలు. 'యిదే మాపనన్న'ట్టు మళ్ళీ నవ్వారు. 'వన్సుమోర్' అనకుండానే అమ్మాయిలు మళ్ళీమళ్ళీ నవ్వుతారని మూర్తికి తెలియదు. నలుగు రమ్మాయిలుంటె నలభైసార్లు నవ్వుతారని కూడా తెలియదు మూర్తికి. యిలా ఓ మగాణ్ణి—చాలా'కావ్'గా

వుండే ఓ 'బి.కాం' అబ్బాయిని—పట్టుకుని కాకపోయినా ముందుగా పెట్టుకుని ఓ అరడజను బియస్సీ అమ్మాయిలు నవ్వేస్తుంటే మూర్తికి కోపం వచ్చింది. కోపం యింకా కొంచెం ఎక్కువయ్యింది' అనుకున్నాడు మూర్తి. దానికి తార్కాణంగా కాళ్ళు మరింత తడబడ్డాయి. 'యిహ లాభం లేద'నుకున్నాడు మూర్తి. అలా అని యింతవరకూ లాభం వుందనుకున్నాడని కాదు. ఎందుకో మరి లాభంలేదనుకున్నాడు. కనీసం తనకోసం కాకపోయినా మగాళ్ల పరువుకోసం అయినా ధైర్యంగా నిలబడాలనుకున్నాడు క్రిందికి చూస్తూ ... హఠాత్తుగా దృష్టి 'బాట్లీబాయ్' పుస్తకం మీద పడింది. 'యింత పెద్దవాణ్ణి నేను నీ ప్రక్కనుండగా నీకెందుకు భయం' అన్నాడు బాట్లీబాయ్. 'అచ్ఛా, భాయ్' అన్నాడు మూర్తి. బాట్లీబాయ్ పుస్తకాన్ని యింకా గట్టిగా పట్టుకుని తలెత్తి సూటిగా ఆ అమ్మాయిలవైపు చూశాడు. యిదంతా కొన్ని క్షణాల్లో జరిగింది. అలా అందరూ నవ్వుతూ, మూర్తిని ఏడిపిస్తున్నామనుకొని మళ్ళీ మళ్ళీ నవ్వుతూవుంటే అందులో ఒకమ్మాయి మూర్తివంకే నిశ్చలంగా చూస్తూ వుంది. యింతవరకూ అలాంటి చూపు ప్రేయసి చూసేచూపు అని కథల్లో చదివాడు. సినిమాల్లో అట్లా చూసుకుంటుంటే చూశాడు. కానీ నిజ జీవితంలో కూడా యిట్లా జరుగుతుందనీ, నిజంగా ఆ చూపు తనమీదకే ఓ అమ్మాయి విసుర్తుందని మూర్తి ఎప్పుడూ అనుకోలేదు... మూర్తి వాళ్ళని తప్పుకుని ప్రక్కగా వెళ్ళిపోయాడు.

క్లాసులో మూర్తి ఆలోచిస్తూ కూర్చున్నాడు. మనస్సు ఎక్కడో వుంది. లెక్చరర్ అడిగాడు కూడా, 'మిస్టర్ మూర్తీ! అప్పర్ ఛాంబర్ టు లెట్?' అంటూ. 'అండర్ కన్సిడరేషన్' అన్నాడు లోపలి మూర్తి. యింతలో యింటర్వెల్‌లో ఏదో మీటింగు వుందని, తప్పక రావాలని నోటీసు వచ్చింది.

...యింటర్వెల్లో మూర్తి కూడా 'కళాసదనం'కు చేరాడు. 'ఫస్ట్ అయిటమ్ ఆఫ్ ది ప్రోగ్రాం—ప్రేయర్' అంటూ చదివాడు సెక్రటరీ. అందరూ లేచి నిలబడ్డారు. ఒకమ్మాయి మైకు ముందుకు వచ్చి నిలబడింది...'అరె, ఆ అమ్మాయే!' అనుకున్నాడు మూర్తి. అమ్మాయి కూడా మూర్తి వైపు చూసింది. మూర్తి అసలే పొడుగు. అందులో 'ప్రేయర్' సమయం అని మరీ పొడుగ్గా నిలబడ్డాడు. 'ఆ అమ్మాయి' స్టేజిమీదుండే సరికి యింకొంచెం హైట్ వచ్చింది. అందుకే అమ్మాయికి తొందరగా కనిపించాడు ... 'స్టేజి మీద నుంచి కూడా ధైర్యంగా నా వంకే చూస్తోందే?!' అని మూర్తి ఆశ్చర్యపోయాడు

'వరేయ్! యిది ప్రేయరు సమయం. వెధవ్వేషాలెయ్యకు. కళ్ళు మూసుకుని నిలబడు. ఆ ముందు బెంచీలో లెక్చరర్‌గార్ని చూడు ... ఎలా కళ్ళు మూసుకుని నిలబడ్డారో...అలా నిలబడు' అన్నాడు లోపలి మూర్తి.

'ఆయనా?...ఆయన క్లాసులోనూ అంతే. కళ్ళు మూసుకుని పాఠం చెపుతాడు ... ఆయన్లా వుండే వాణ్ణే... కానీ ఆపైన... స్టేజిమీద చూడు ఎవరున్నారో?...పైగా నావంకే చూస్తోంది' అన్నాడు మూర్తి.

'నీవంకే చూస్తోందా. నా తండ్రీ !... పిచ్చిగాని ఎక్కేను...తర్వాతేడిస్తే నాకేం తెలియదు. తెలుసా' అన్నాడు లోపలివాడు.

'నువ్వు బాగా వున్నంతకాలం నాకేం ఫర్వాలేదు కానీ కాస్సేపు నువ్వు నోరు మూసుకో...ఆ అమ్మాయి ఆఖరి చరణంలోకి వచ్చింది. కాస్సేపు సరిగా చూడనీ' అంటూ కసురుకున్నాడు మూర్తి. లోపలివాడు చిన్న బుచ్చుకున్నాడు. మూర్తి విజృంభించాడు. ఆ అమ్మాయిని అలానే చూడసాగాడు. సన్నగా, తెల్లగా అచ్చు 'బాపు' బొమ్మలావుంది. ('బాపు' బొమ్మ తెల్లగావుందో, నల్లగా వుందో కూడా తెల్సిందా యీ కథరాసే ఆయనకి' అని కోప్పడకండి. అంతబాగా వున్నమ్మాయి నల్లగా వుంటుందిటండీ, మీ పిచ్చిగాని! ఒహవేళ నలుపైనా అది నలుపా?... ఎన్నటికీ కాదు) లేతగులాబీ రంగుచీర, ఆదే రంగు చాకెట్టు...మెళ్లో నాజూగ్గా చిన్నగొలుసు.

'మోస్ట్ బ్యూటిఫుల్' అనుకున్నాడు మూర్తి...పాట ఆగిపోయింది. 'అమ్మాయి' స్టేజిదిగి వెళ్ళిపోయింది. మూర్తి యీ లోకంలోకి వచ్చాడు...

మీటింగవ్వగానే మూర్తి ఫస్టవరు క్లాసుకు వెళ్ళిపోయాడు. సాయంత్రం అయిదు గంటలవాకా తీరికలేదు. అయిదింటికి కాలేజీ గేటుదగ్గరకు వచ్చాడు. ప్రక్కనేవున్న కిళ్ళీకొట్టు దగ్గర నిలబడి 'అమ్మాయి'కోసం చూడటంమొదలెట్టాడు. ఎంతోమంది అమ్మాయిలు వెళ్ళారు. కానీ యీ 'అమ్మాయి' మాత్రం రాలేదు. మూర్తి లోపలికి వెళ్ళాడు. లేడీస్ వెయిటింగు రూంకు తాళం వేస్తున్న ప్యూను కనిపించాడు యింటిముఖం పట్టాడు మూర్తి...

గదికి వస్తూనే చేతిలో పుస్తకాలు టేబిలు మీదికి విసిరాడు మూర్తి. టేబిలు ప్రక్కనే వున్న మంచంమీద పడుకుని, ఎదురుగావున్న కోటు, టై ల వంక చూస్తున్నాడు నరసింహం. నరసింహం మూర్తి స్నేహితుడు. నిరుడు బి. ఎ. పేసయ్యాడు. ప్రస్తుతం నిరుద్యోగి. ఉద్యోగాలకి అప్లయ్ చెయ్యటం, యింటర్వ్యూలకెళ్లటం ప్రస్తుత వుద్యోగం. బెజవాడకి దగ్గర్లో వున్న వో పల్లెటూరు స్వగ్రామం అవటం వల్ల, అక్కడినుంచి వుద్యోగప్రయత్నాలు చెయ్యటం కష్టం అని బెజవాడని కేంద్రంగా పెట్టుకుని ఉద్యోగాన్వేషణ సాగించాలనే ముఖ్యోద్దేశంతో బెజవాడ వచ్చాడు. వచ్చి మూర్తి రూంలో చేరాడు.

'వరేయ్ సింహం! నువ్వాట్టే వెధవవిరా. ఎప్పుడూ మధ్యాహ్నం తోచక అటు కాలేజీ వేపుకి వచ్చేవాడివి యివ్వాళే ఎదో యింటర్వ్యూ తగలడిందని మానెయ్యటంతో నాపనేవయ్యిందో తెల్సా' అన్నాడు కోపంగా మూర్తి.

'ఏం చావమంటావు ? అయినా యింటర్వ్యూ అంటే ఏఁవిటనుకున్నావ్... నిరుద్యోగుల పాలిటి ఆశాజ్యోతి;ఒక్కోప్పుడు కల్పతరువు కూడా. 'అయ్యా...యింటర్వ్యూ వచ్చింది. ఉద్యోగం రాబోతుంది. ఓ ఏభై అప్పివ్వండీ' అంటే అప్పు పుడుతుందా లేదా? అలాంటి యింటర్వ్యూని అంత యిదిగా తీసిపారెయ్యకు ... అసలీ రోజుల్లో యింటర్వ్యూలు రావటఁవే గొప్ప. కొంతకాలం క్రిందట ఉద్యోగం రావటం కూడా పెద్దగొప్ప విషయం కాదు. 'అం... చదివాడు. ఉద్యోగం వచ్చింది' అని అదేదో సామాన్య విషయంగా కొట్టేసేవాళ్ళు. కొన్నాళ్ళక్రితం వరకూ ఉద్యోగం దొర

కటం కష్టంగా వుండి దొరికితే చాలా గొప్ప విషయంగా చెప్పుకునే వాళ్ళు యిప్పుడు యింటర్వ్యూ రావటమే గొప్ప... చివరికా యింటర్వ్యూ తగలడుగాక ... అయినా యిది గొప్పవిషయమే...ఆ విషయం ప్రాలోజుల క్రిందట మా నాన్నకి రాస్తే సంతోషించి విన్నో ఏభై పంపాడా లేదా... కాబట్టి యింటర్వ్యూనట్లా తీసిపారెయ్యకు...యింతకూ నేను రాకపోవటం వల్ల నీకు వచ్చిన నష్టం ఏమిటి?... లేడీస్ వెయిటింగురూం దగ్గర్నించి వక్కడివే వెళ్ళాల్సొచ్చిందా? నువ్వు లైబ్రరీలో వుండగా అమ్మాయిలెవరన్నా తలుపు దగ్గర గంటల తరబడి బాతాఖానీ కొడ్తూ నిలబడితే నీకు వాళ్ళని తప్పుకోమనే ధైర్యం లేక లైబ్రరీలోనే క్రమగ్గిపోయావా? లేదా అమ్మాయిలందరూ పక్కుమ్మడిగా...' అంటూ నరశింహం చెప్పుకు పోతున్నాడు.

'ఛ...వెధవా...ఆపు నీ వాగుడు. అర్ధం లేకుండా నాయకుళ్ళా ఏమిటా వుపన్యాసం... అలాంటివి జరిగితే నీ బోడి సహాయం

# ఆ అమ్మాయి

ఎందుకూ?' కసురుకున్నాడు మూర్తి.

'నాయనా... పూర్వం ఈ పరిస్థితుల్లోనే నేను నిన్ను రక్షించిన సంగతి నువ్వు మర్చిపోయినా నేను మర్చిపోలేదు. అందుకే చెప్తున్నాను.' అన్నాడు నరశింహం.

'ఒరేయ్ సింహం! వాగుడు కట్టిపెట్టి నాబాధ కాస్త ఆలోచించరా...నీకు జమున సినిమాకి డబ్బులిస్తాను' ఏడ్చాడు మూర్తి.

'సరే, చెప్పు...ఆగు ముందుగా నే చెప్పే షరతుకు వప్పుకొని మరీ చెప్పు. చక్కగా 'నరసింహం' అని మావాళ్ళు పేరు పెడితే 'సింహం' అంటూ నీ కటింగ్ పేర్లేమిటి? ఏ 'నర్సూ' అనో ముద్దుగా పిల్చి చావరాదూ? అలా పిలుస్తానంటేగానీ నువ్వు చెప్పేది వినను' నిష్కర్షగా చెప్పాడు నరశింహం.

'సరే, యిహనించలాగే పిలుస్తాను... ఏం జరిగిందంటె...' అంటూ మొదలెట్టాడు మూర్తి.

'ఆగాగు. చేసిన మంచిపనుల గురించి కంచుకంఠంతో మరీమరీ మళ్ళీమళ్ళీ చెప్పి, తప్పులూ, తప్పుడుపన్లూ దాచేసే నాయకుడి మాదిరి పరుగెత్తకు. యింకో షరతు కూడా వుంది, విను...యింతకాలం నన్ను 'సింహం' అని పిల్చినందుకు ఎపాలజీ చెప్పుకు తీరాలి.' అన్నాడు నరసింహం,

'ఒరేయ్! చెట్టెక్కితే వూరుకున్నా. చిట్టచివరి కొమ్మవరకూ వెళ్ళితే నీకే నష్టం తెల్సిందా?' అన్నాడు మూర్తి.

'ఒరేయ్! అవసరంలేదు. నాకేం ఫర్వా లేదు. ఏ కొమ్మెక్కినా పడను. త్వరగా చెప్పకోలేకపోతే ఆకాశంలోకెగురుతాను' అన్నాడు నరసింహం.

'నాయనా హిరణ్యాక్షా! అయితే విను. నిన్ను 'సింహం' అని ఎందుకు పిలిచే వాణ్నంటే...నాక్కాస్త ధైర్యం తక్కువ; అదీగాక నాపేరుకూడా ధైర్యాన్నిచ్చేది కాకపోవటంవల్ల స్నేహితుడి పేరుతోనన్నా ధైర్యం వస్తుందని అలా పిలిచాను. వెధవాయ్! దీనికి ఎపాలజీట...' ఏడ్చినంత పనిచేశాడు మూర్తి. నరసింహం జాలి పడ్డాడు. 'సరే...చెట్టుమీంచి దిగాను. చెప్పు' అన్నాడు.

'ఒరేయ్! యివ్వాళ ప్రొద్దున ఎకౌంట్సు క్లాసులోంచి వస్తుంటే ఒకమ్మాయి కనబడింది...అబ్బ! ఏం బ్యూటీ అని. ఎలిజబెత్ టేలర్‌మాదిరుంది...'

'స్టాప్... వాటీజ్ యువర్ నేమ్? నీ యస్సెల్సీ రిజిష్టరెత్తుకురా. దాంట్లో నీ అయిడెంటిఫికేషను గుర్తుల్చూడాలి. త్వరగా చెప్పు. లేచి రిజిష్టరు తీసుకురా' అంటూ హఠాత్తుగా అడ్డుకున్నాడు నరసింహం మధ్యలో.

'ఏమిట్రా యిదంతా సొంతం వినకుండాను...'

'కాదు. ముందుది చెప్పు. నువ్వు మా మూర్తివేనా అని అనుమానం. కాబట్టి నువ్వు వాటికి సమాధానం చెబుతేగానీ సొంతం వినను'

మూర్తి పేర్చి చెప్పాడు. రిజిష్టరు తీసుకొచ్చాడు. 'ఏ పేజీలో వుంటయ్ ఈ అయిడెంటిఫికేషన్ గుర్తులు' అన్నాడు.

'నీకివన్నీ ఏం తెలుస్తయ్. యింతవరకూ యస్సెల్సీ రిజిష్టర్లో మార్కులపేజీ తప్ప



మా తమ్ముడింటిఫికేషను వేకెన్సీ వున్న పేజీ సంగతి తెలియదు. యిటు పారేయ్ వే చూస్తాను. ఉద్యోగాల కన్సాయ్ వెయ్యటం మొదలెడితే గాని నీకీ సంగతులు తెలియవ్. మొదటి పేజీ తియ్యి' అని గుర్తులన్నీ చూసి

'సరే, సరా మూర్తి వే...ఒరేయ్ మూర్తి! ఒక్కరోజులో ఎంత మారిపోయ్యావు? ఆడపిల్ల గురించి మాట్లాడేస్తున్నావ్?! నాకు బోల్డు ఆశ్చర్యంగా వుంది. రికమండేషను లేకుండా ఓ వుద్యోగం వచ్చినా నాకాశ్చర్యం లేదు. కానీ...' అంటూ చెప్పుకుపోతున్నాడు నరసింహం.

'ఒరేయ్...సాంతం విను...ఆ అమ్మాయి యివ్వాళ కాలేజిలో నావంక రెండుసార్లు చూసింది. మొన్నినాళ మధ్యాహ్నం అటువేపు కొస్తే ఆ అమ్మాయి యింటి కెళ్ళేటప్పుడు ఆ అమ్మాయికి కొంచెం దూరంలో నడుస్తూ యిల్లెక్కడో తెల్సుకునే వాళ్ళం. ప్రోగ్రాం అంతా నాశనం అయ్యింది' హీనస్వరంతో అన్నారు మూర్తి.

'హాయ్ నా మూర్తి! విచారించకు. యివ్వాళపోతే రేపుంది. రేపు ఆ అమ్మాయి రిక్షా వెనకాల పరుగెత్తో, ఆ అమ్మా ఎక్కిన బస్సులో వెళ్ళాడో ఎట్లాగో నీకా అడ్రసు తెస్తాను. అధైర్యపడకు ... ముందలా సత్యనారాయణపురం స్టేషను వేపుకు పద. హోటల్లో కూర్చుంటే బోల్డు అయిడియాలొస్తయ్' బిల్లు మూర్తి నెత్తిన కొట్టొచ్చుగదా అని సంతోషిస్తూ అన్నాడు నరసింహం.

'ఒరేయ్! మధ్యాహ్నమే వున్నావుగా? రెండ్రోజుల్నుంచి పోస్టుమేన్ కోసం చూస్తున్నాం, వాడు మనియార్డరు రాలేదనటం. ఏ మొహంతో హోటలుకు తీసుకు పొమ్మంటావ్!? సిగ్గులేదూ ?' చివాట్లేశాడు మూర్తి.

'ఏవిటది ? అదేవిటో తెలియద' న్నాడు నరసింహం...కాని మళ్ళీ కాస్సేపటికి—

'పోనీ కనీసం సినిమాకెళ్దాం...టైమింకో అరగంటుంది. బయల్దేరు. యివ్వాళ కనీసం సినిమాకైనా వెళ్ళాల్సిందే. లేకపోతే రేపు నీకా సహాయం చెయ్యను' అన్నాడు నరసింహం.

'సర్సా! నీకు నేను 'సర్సు'లా కన్పిస్తున్నానట్రా?...అయినా ఒరేయ్, నీకన్నా ఆ అప్పారావే నయంరా. వాడికొస్తే వస్తుందని ఆశన్నా వుంటుంది. మరి ఫ్రీ సర్వీసు గాడి వయ్యావు...కానీ నాదగ్గిర కానీ కూడా లేదు. తన్నుకు చావు' అన్నాడు. నరసింహం నవ్వాడు.

'ఒరేయ్ ... కానీ యిప్పుడెవర్దగ్గరా వుండదు. అదుగో బొజ్జపెంచి ఆ కొట్లో కూర్చున్నాడే...అతగాడి జేస్తేబ్బు వెతికినా కానీ కన్పించదు. అందుకని నీదగ్గర లేక పోవటంలో ఆశ్చర్యంలేదు...అయినా డబ్బులేనని అంత ఖచ్చితంగా చెపుతున్నావ్; నాతోవని అయిపోయిందనుకున్నావా ? వాడెవడో ఏలుదాటి తెప్ప తగలేశాట్ట. నువ్వావనిముందే చేస్తున్నావ్, జాగ్రత్త. రేపు నీ ప్రేమ వ్యాసంలో నా అండదండలుండాలి. తెల్సా ?' బెదిరించాడు నరసింహం. మూర్తికి అతగాడ్చెప్పిన దాంట్లో నిజం వుందనిపించింది. అంతా నిజమేననుకునేసరికి భయం వేసింది.


'సరే...పద' అన్నాడు మూర్తి. యిద్దరూ సైకిలు తీసుకు బయల్దేరారు...దూరంగావున్న కొత్తడాబా ముందు కారు కనిపించింది.

'ఒరేయ్, నారదా! ఆ కొత్తగా కట్టిన డాబాలోకి ఎవరో వచ్చినట్టున్నారు' అనడిగాడు మూర్తి.

'ఎస్...యివ్వాళే ఎవరో గృహ ప్రవేశం చేశారు. మధ్యాహ్నం రెండింటికి కాఫీ కెడ్తావుండగా ఆ విషయం తెల్సింది' అంటూ వివరాలు చెప్పాడు నరసింహం.

'సరేగాని సింహం!...యివ్వాళ జమున సినిమాకి నిన్ను తీసుకు వెడుతున్నందుకు గాను, రేపట్నుంచి పది రోజులవరకూ నే చెప్పే పనులన్నీ చేస్తూ, నేరమ్మనప్పుడల్లా ఎదురుచెప్పకుండా రావాలి...' చెప్పుకుపోతున్నాడు మూర్తి. ప్రక్క గోడమీద పోస్టర్సు చూస్తూ జమున పిక్చరు తల్చుకుంటూ 'ఊఁ' కొడుతూ నడుస్తున్నాడు నరసింహం.

'సరిగ్గా విను...ఆ అమ్మాయి కనిపించినప్పుడల్లా గట్టిగా నీ లౌడ్‌స్పీకరు గొంతుతో నాగురించి మంచిగా చెప్పెయ్యాలి. నాకు ఎన్నిటిలో ఫస్టుమార్కులొచ్చిందీ, వచ్చే ఏడు నేను నేను ఆంధ్రాయూనివర్



టీలో ఎం. కాం. చదివే సంగతి, అదయ్యాక లెక్చరర్‌గా చెయ్యదల్చుకున్న సంగతి, యింకా... నేనుండబట్టే నువ్వు ఉద్యోగం లేకపోయినా! బ్రతికి గిల్చుతున్నానని...' మధ్యలో హఠాత్తుగా ఆపేశాడు మూర్తి... యిద్దరూ ఆ కొత్త దాబా ముందున్నారు. మూర్తి చూపు కొత్త యింటి వరండాలోకి పడింది. పావ నెత్తుకుని లోపలికి వెళ్లే అమ్మాయి, మూర్తిని చూసి వెనక్కి తిరిగి వరండా చివరికొచ్చి నిలబడింది. మూర్తి 'అరె' అనుకున్నాడు. మళ్లీ చూశాడు. నడుస్తూనే మళ్లీ మళ్లీ చూశాడు. ఇల్లు దాటిపోయింది. ఆగిపోయాడు మూర్తి.

'నడవ్వేరా' విసుగ్గా అన్నాడు నరసింహం.

'ఆగరా ... అలా వెనక్కెడుదాం పద' అన్నాడు మూర్తి.

'నీ బొంద...యిప్పటికే టయిమయిపోయింది. ఆరున్నర అవుతోంది' తొందరపడ్డాడు నరసింహం.

'బాబ్బాబు అలా వెనక్కెడుదాం' అంటూ బ్రతిమాలాడు మూర్తి.

'యిలాంటి వేషాలు వేస్తే నీకు నా సహాయం ఏ మాత్రం దొరకదు. జాగ్రత్త ...సైకిలెక్కు పోదాం' అంటూ భీష్మించాడు నరసింహం.

'ఒరేయ్, సింహం! నీమేలుకే చెపుతున్నా. వెనక్కెడుదాం. యిందాక అక్కడొక రూపాయి బిళ్ల కనిపించింది. ఎందుకులే తీసుకోవటం మనది కానిదనుకున్నా. తీరా యిపుడు చూస్తేనా దగ్గర రెండు రూపాయిలే వున్నాయ్. అది కూడా తీసుకుంటె ఎందుకయినా వుంటుంది. అందుకే వెనక్కెడదాం' అన్నాడు మూర్తి.

'మరా సంగతి ముందే చెప్పెద్దూ? పద యీపాటికి ఎవరన్నా తీసుకునుంటారేమో కూడాను' అంటూ వెనక్కి తిరిగి నడక వేగం హెచ్చించాడు నరసింహం.

'నెమ్మదిగా నడు... జాగ్రత్తగా క్రింద చూడు' కాషన్ యిచ్చాడు మూర్తి ... నరసింహం కళ్లన్నీ నేలమీదున్నాయ్. మూర్తి కళ్లు వరండాలో వున్న 'అమ్మాయి' మీదున్నాయ్...

'ఆ అమ్మాయే' అనుకున్నాడు మూర్తి ...అమ్మాయి గులాబిలా నవ్వింది ... మూర్తి రాకెట్టులో ఎక్కి గోళాలన్నీ తిరిగాడు...హఠాత్తుగా వీపుమీద దెబ్బ పడ


ఋతుక్రమం ఆలస్యమైతే?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవి పిల్సు" వాడండి.



పూర్తికోర్సు ప్యాకెట్టు 28 మాత్రలు వెం. (రు.) ...
సగం కోర్సు ప్యాకెట్టు 14 మాత్రలు వెల రు. ...
ప్రతి చోటదొరకును

"దేవి పిల్సు" ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగా కాక పోయిన, బాధతో కూడిన, లేక ఆగిపోయిన బహిష్టుకు దేవి పిల్సు బాగుగ గుణమిచ్చును.

1 అన్ని సందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును.
2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించదు.

MFRS: SEENU & CO., MADRAS-21

ప్రఖ్యాత కెమిస్టులు మరియు డ్రగ్గిస్టు లందరి వద్ద లభించును.

Advt. Permitted under G.O. MS. No. 1121



ఆరోగ్యము

బాగుగా ఉండేలా చూచుకొనుటకు మీకు ముఖ్యమైన

విటమినులు

మరియు

ఖనిజ లవణములు

ప్రతిరోజు కావాలి...



వాటిని పొందుటకు ఒక

విమ్‌గ్రాన్

బిళ్ల మాత్రమే చాలును

దీనిలో 11 ముఖ్యమైన విటమినులు మరియు 8 ముఖ్యమైన ఖనిజ లవణములు కలవు

ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది. విమ్‌గ్రాన్‌ను నేడే కొనండి!

SQUIBB SARABHAI CHEMICALS

® రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు

Shilpi SC 5367 Tel

ఆరోగ్య అనారోగ్య
పరిస్థితులలో మహిళలు

ఆరోగ్య,
సౌభాగ్యములకు
ఆధారపడునది
లోధ్ర

66 సంవత్సరముల పైగా
ప్రసిద్ధినొందినది



కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ - సికిందరాబాదు - మదుర.
బరహంపురం. బెంగుళూరు




పు స్త క ము లు

5 పుస్తకముల సెట్టు రు. 5-50.
(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS,
(WAT-7) Beat No. 13, Aligarh.



వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్



నెలకు రు. 10/- వంతున సులభముగా చెల్లించి రు. 320 విలుగల ప్రపంచ ఖ్యాతిగల 'బెరి క్వీన్' పోర్టబుల్ 3 బ్యాండ్స్, ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్లు పొందండి. వివరములకు:

ATLAS CO., (APW-M22)
Box No. 1329, Delhi-6.


# ఆ అమ్మాయి

టంతో క్రిందకొచ్చి పడ్డాడు.

'రూపాయేదిరా' అంటున్నాడు నరసింహం.

'రూపాయీ లేదూ...నీ తలకాయా లేదు. అటు చూడరా ... రూపాయిలు ... కోటి రూపాయలకన్నా విలువైంది.'

'ఓహో, యిదన్నమాట నీ బాక్వర్డు మార్చికి కారణం... యీవిడేనా నీ హీరోయిన్' సందర్భం అర్థం చేసుకున్న నరశింహం ప్రశ్నించాడు.

'అవునురా ... నా ప్రణయారాధి దేవత... నా హృదయ...'

'స్టాప్...పబ్లిక్కు రోడ్డిది' అని అలా నిలబడుండటం బాగాలేదని మూర్తిని వెనక్కి లాక్కెళ్ళాడు నరసింహం.

'ఒరేయ్, రోమియో, సినిమాకెళ్ళాక వచ్చి ఆలోచిద్దాం పద' అన్నాడు నరసింహం.

'ఛ...వెధవ !...సినిమా ? సినిమా?... ఏం వచ్చింది సినిమాకి రేపుండదా' కోపంగా అన్నాడు మూర్తి.

'నాయనా ... వ్యవహారం చాలా దూరం వచ్చిందే...జమున పిక్చరనంగానే రెక్కలు కట్టుకు వాలే వాడివి... యిప్పుడి దేమిటి? రెక్కపట్టుకుని లాక్కెళ్ళాల్సొస్తోంది... సినిమా రేపున్నా మనం వుంటామో లేదో తెలియదు. అయినా తెలుగు సినిమామీద అంతనమ్మకంతగదు.అందుకని అనుకున్నపని వెంటనే చెయ్యాల్సిందే...సినిమాకు వెళ్ళాల్సిందే' నిక్కచ్చిగా చెప్పాడు నరసింహం.

'సరే, పద...అటు తిరిగెద్దాం'అన్నాడు మూర్తి వెనక్కి తిరుగుతూ.

'ఎటు?...మళ్ళీ వెనక్కా?'

'అవును... యీ దారిన నేడితే సైకిలు లైసెన్సు లేదని పట్టుకుంటారు. మనం లైసెన్సు కట్టలేదు. యిది కాస్తా లాక్కుంటాడు తెల్సిందా?...నడు వెనక్కి.'

'అరి వెధవా! ఎలాగైతేనేం మళ్ళీ తిరిగావ్ వెనక్కి' అన్నాడు వెనక్కు తిరుగుతూ నరసింహం...మళ్ళీ యింటి ముందుకొచ్చారు. ప్రక్కగదిలోంచి చూసిందేమో మళ్ళీ వచ్చింది వరండాలోకి ఆ 'అమ్మాయి'. మూర్తి భారంగా నడుస్తున్నాడు. లాక్కుపోతున్నాడు నరసింహం మూర్తిని. యిల్లు దాటిపోయింది. మూర్తి తెలివిలోకి వచ్చాడు.

'ఎక్కు సైకిలు' అన్నాడు నరసింహం.

'నీకు హృదయం లేదురా సింహం... అందుకే నిన్ను సింహం అని పిలిచాను' అన్నాడు కోపంగా మూర్తి.

'అయితే యిందాక అపాలజీలో చెప్పింది అబద్ధమా?'

'ఆఁ...అంతా అబద్ధం ... లేకపోతే ఆ అమ్మాయి అంత రెస్పాన్సిస్తుంటే ఓ అరవైసార్లు అటూ యిటూ తిరక్క, సినిమా అంటూ ఏడుస్తావేం?' చాలా బాధగా అన్నాడు మూర్తి.

'నాయనా దేవానందం ... లక్షణంగా తిరుగు. లక్షసార్లు తిరుగు. నా డబ్బులు నాకు పారెయ్యి, నే సినిమాకి పోతాను.'

'ఒక్కణ్ణే తిరగటం కొంచెం కష్టంరా ... తోడుగా వుంటె ఏదో మాట్లాడుతూ వుంటె కొంచెం భయం పోతుంది'

'అలాగైతే రేపట్నుంచీ తిరుగుదాం. యివ్వాళ మాత్రం సినిమాకి తప్పదు' అల్టిమేటం యిచ్చాడు నరసింహం.

'అయితే పద' అంటూ మళ్ళీ వెనక్కి తిరిగాడు మూర్తి.

'వెధవా... మళ్ళీ వెనక్కా ... అక్కడ సైకిళ్ళు పట్టుకుంటున్నారన్నావుగా? యిటే పోదాం'

'అది కాదురా ... మన చాకలి బట్టలెప్పుడు తెస్తాడో కనుక్కుందాం. వాడి లాండ్రీ యీ దోవలోనేగా?'

'వెధవ్వేషాలెయ్యకు ... చాకలి బట్టలు తీసుకెళ్ళింది నిన్న. అప్పుడే తెస్తాడా? నేను మళ్ళీ మళ్ళీ తిరగను' అని సైకిలుకు స్టాండు వేసి వంతెనదిమ్మకానుకుని నిలబడ్డాడు నరసింహం... మూర్తి కాస్సేపయాక మొదలెట్టాడు.

'సింహం! యివన్నీ ఎందుకు? నేనివ్వాళ సినిమాకు రాలేనురా. నువ్వెళ్ళు' అంటూ నరసింహానికి ఓ రెండు రూపాయిలిచ్చాడు. 'జాగ్రత్త' అంటూ నరసింహం సైకిలెక్కి వెళ్ళిపోయాడు.

(ఇంకా వుంది)

పెద్ద కథ

# ఆ రాత్రి



(గత సంచిక తరువాయి)

మూర్తి నరసింహం వెళ్ళిన వైపు చూస్తూ రెండు నిమిషాలు నిలబడ్డాడు. జేబు లోంచి రుమాలుతీసి మొహంతుడుచుకున్నాడు. దేవానందం క్రాపుని చేత్తో దిద్దుకున్నాడు. కాలరు సర్దుకుని ఏదో పనువున్న వాడిలా మళ్ళీ బయల్దేరాడు ఆ యింటివైపు. ఆ అమ్మాయి అక్కడే వుంది. మూర్తి ఎంత నెమ్మదిగా నడచినా యిల్లు దాటి పోయింది. అరగంటలో అరవైసార్లు అటూ యిటూ తిరిగాడు ... (పక్కనేవున్న కిళ్ళీకొట్టు వాడు తనవంకే చూస్తున్నట్లు 'ఫీల'య్యాడు. అటుప్రక్క, మిషనుకొట్టు వాడుకూడా అట్లాగే చూస్తున్నాడు. ఏదో పనిమీద పోతున్నవాడిలా తొందరగా పోతున్నా వాళ్ళు నవ్వుకుంటున్నట్లని పించింది... 'వెధవలు... ఔత్సాహిక నత్తేదారులు' అని తిట్టుకున్నాడు మూర్తి...వాళ్ళకోసమైనా తనేదైనాపని కల్పించుకోవాలి. ఏంపని?... వక్కపొడి పొట్లం...'రైట్... వక్కపొడి పొట్లాలు కొనొచ్చు' అనుకున్నాడు. తడవకో వక్కపొడి పొట్లం కొనటం మొదలు పెట్టాడు...

జేబంతా వక్కపొడి పొట్లాలతో నిండి పోయింది. వరండాలో అమ్మాయి యింత సేపూ మంచోలేక స్టూలుమీద కూర్చుంది. 'సారీ' అనుకున్నాడు మూర్తి... యిలా ఏడున్నరగంటలవరకూ పహరా యిచ్చాడు. కొంతసేపటికి కాళ్ళు నొప్పులు పుట్ట సాగినయ్...బాట్లు చాలా బరువుగా కని పించినయ్. యివాళ్టికి గస్తీ చాలను కున్నాడు. యింతలో వరండాలో కూర్చు న్నమ్మాయి లోపలికెళ్ళింది.

'ఛ...మొదట్లోనే విసుగుపుట్టించాను' అనుకున్నాడు మూర్తి. తన్నుతాను తిట్టు కున్నాడు...కానీ యింకో రెండు నిమిషాల్లో ఆ అమ్మాయి ఓపదేళ్ళ కుర్రాణ్ణి తీసు కుని బయటకొచ్చింది పాడుతూ. పాట స్పష్టంగా విన్నాడు—'యుఆర్ సెవెంటీన్... గోయింగాన్ ఎయిటీన్...' అంటూ పాడ్తోంది. 'వెంట వెడదాం' అనుకున్నాడు మూర్తి...'వెళ్ళి ఏంచెయ్యాలి?' ... ఏం తోచలేదు. 'ఈలవేస్తే?' అనుకున్నాడు. 'ఛ...రౌడీ ననుకుంటుంది' అనుకున్నాడు. 'పోనీ ఆ అమ్మాయి రుమాలేదన్నా క్రింద పడేస్తే బాగుండును' అనుకున్నాడు. అమ్మాయిచేతిలో రుమాలులేదు...

'గుడికెళ్ళి వొచ్చేద్దాంరా తమ్ముడూ' అంది అమ్మాయి. ఆమాటెందుకందో మూర్తికి తెల్సు. కానీ ఆమె యిన్‌స్ట్రక్షన్ ప్రకారం వెళ్ళేందు కెందుకో వెనకాడాడు. కాళ్ళు తడబడ్డాయి. అమ్మాయి వెళ్ళి పోయింది... తిరిగి వచ్చేవరకూ అక్కడే వున్నాడు. గేటు తీసుకుని లోపలికెడుతూ, గేటువేస్తూ తాతాసేపు గేటుదగ్గరే నిల బడింది. 'ఛ...నేనొట్టి ఫూల్‌ న'నుకున్నాడు మూర్తి. గేటువేసి లోపలికెడుతూ 'బినాకా వింటారా, సార్' అంది. మూర్తి నవ్వాడు. 'చీకటిగా వుంది, నవ్వు కనిపించదు. విని పించేలా ఏదన్నా అందా, మను'కుంటేగొంతు లోంచి మాటరాలేదు. కాస్సేపు నరసింహాన్ని తిట్టాడు మూర్తి—'గాడిద, సమయానికి తగలడ్డు' అంటూ ... యింకాస్సేపట్లాగే తిరిగి టైం చూసుకున్నాడు. తొమ్మి దయింది. కాళ్ళునొప్పులు పుడుతున్నయ్. రూంకు చేరుకున్నాడు. వక్కపొడిపొట్లాలన్నీ ఎదురుగావున్న టేబిలుమీదపోసి వాటివంకే చూస్తూ మడతకుర్చీలో పడుకున్నాడు... ఎప్పుడు నిద్రపట్టిందో ఏమో, నరసింహం వచ్చి—

'వక్తి! యూనిఫారంలో నిద్రేవిట్రా' అనేటప్పుడు మెలకువ వచ్చింది మూర్తికి.

'సింహం! నీఅంత మిత్రద్రోహి యింకో డుండడురా. యింకోఛాన్సు పోయింది, వెధవ సినిమాపిచ్చి నువ్వూను' అంటూ అరిచాడు మూర్తి.

'నేను మాత్రం బాపుకున్నదేముంది? జమున సినిమాఅని వెడితే వాడేదో చూపించాడు. బయటబోర్డు కట్టి చూపించే దింకోసినిమా...అయినా వాళ్ళననేం లాభం? నువ్విక్కడే ఆలశ్యంచేశావు. దాంతో నేను బయటున్న బోర్డుమీద డేటు చూడకుండా తొందరగా వెళ్ళిపోయానోపలికి. వాడేదో అరవసినిమా చూపించాడు. రెండు రూపాయలు క్షవరం' అన్నాడు నరసింహం ఏడుస్తూ.

'పోనీలే, పోతేపోయింది. రెండు రూపాయలేగా...ఏడవకు' అన్నాడు మూర్తి.

'నా ఏడుపుపోయిన వాట్నిగురించి కాదు, మళ్ళా నువ్వింకో రెండురూపాయి లివ్వాలి గదా అని వాటికోసం నా ఏడుపు' అన్నాడు నరసింహం

'వెధవాయ్, ముందు కాళ్ళకు బంధం వెయ్యకు. అరిచి చచ్చినా యివ్వను' అని 'సరేలే ముందలోచన ఎందుకు రేపటి సంగతి తర్వాత చూద్దాం' అన్నాడు ముందాలోచనవచ్చి.

మూర్తి లేచి టేబిలుమీదున్న గడియారం వైపు చూశాడు. ఎనిమిదయ్యింది. ప్రక్కనేవున్న వక్కపొడి పొట్లాలవంక చూశాడు. సగంపైగా ఖాళీ అయినయ్. ప్రక్కనే కూర్చుని పేపర్లో వాంటెడ్ కాలమ్సు చూస్తున్న నరసింహాన్నుద్దేశించి 'ఏరా, అగ్నిహోత్రావధానుల్లా! వక్కపొడంతా బొక్కేశావ్' అన్నాడు.

'ఏం చావను? యివ్వాళ టిఫినుకు డబ్బుల్లేవు'

'అందుకని వక్కపొడి మింగుతావ్?'

'అంత తెలివి తక్కువవాణ్ణట్రా... ఓ ఏభై పొట్లాలెత్తుకెళ్ళి మన కిళ్ళీకొట్టువాడికి అర్ధరూపాయి కిచ్చేసి దాంతో హోటలుకెళ్ళొచ్చాను' అన్నాడు నరసింహం.

'ఓరివెధవా...సగానికి సగం దండగ చేశావుగదరా... నీకు బుద్ధెప్పుడొస్తుందిరా' కోప్పడ్డాడు మూర్తి.

'ఒరేయ్, ఆట్టేకోప్పడకు. నీకోమంచి విషయం చెప్పాలి... నీ హీరోయిన్ యింటి దగ్గర ఒక వంతెనుంది చూశావా?...ఆ వంతెన మీదనించిచూస్తే వాళ్ళింట్లోవున్న హాలు కనుపిస్తుంది. హాల్లోంచి చూసినా వంతెనమీది వాళ్ళు కనిపిస్తారు. కాబట్టి నువ్వు యింటిముందు తిరుగుతూ కాళ్ళు నొప్పులో అని ఏడవకుండా సాయంకాలం ఆ వంతెనమీద టిప్‌టాప్‌గా నిలబడు... యిది ప్రస్తుత సలహా. తోడు కావాలంటే నేను వుంటాను' అన్నాడు నరసింహం.

'థాంక్యూ మిస్టర్ సింహం...నువ్వు నిజంగా చాణక్యుళ్ళాంటి వాడివిరా'

'మరి మనకి ప్రెజెంటేవిటి?... ఓరెండు రూపాయలిచ్చుకో. రాత్రి మిస్ అయిన సినిమా చూడాలి'

'సరే, ఆమిగతా వక్కపొడి పొట్లాలమ్మి డబ్బులెత్తుకో' అంటూ బ్రష్ తీసుకుని వాకిట్లోకిపోయాడు మూర్తి. మళ్ళీ వెంటనే ఓ కుర్రాణ్ణి వెంటేసుకుని లోపలికొచ్చాడు.

'యితగాడెవరోయ్ గిరీశం' అన్నాడు నరసింహం.

'అదే యింకా తెలియదు...అడుగుదాం... బాబూ, నీపేరేవిటి?' అంటూ ముద్దుగా అడిగాడు మూర్తి. కుర్రాడు సిగ్గుపడ్డాడు.

'మా బాబువికదూ, చెప్పు' అన్నాడు మళ్ళీ.

'రాము' అన్నాడు కుర్రాడు రెండు కళ్ళూ చేతుల్తో మూసుకుంటూ.

'నేనొక టడుగుతాను చెపుతావా?' కుర్రాడిజేబులో వక్కపొడిపొట్లం పెడుతూ అడిగాడు మూర్తి. 'ఓ'అన్నాడు కుర్రాడు...

'రాత్రి మీ అక్కా, నువ్వూ గుళ్ళోకెళ్ళారుకదూ' అన్నాడు. కాస్సేపాలోచించి 'ఊఁ' అన్నాడు కుర్రాడు.

'ఆ అక్కపేరేవిటి?'

'దుర్గ' అంటూ ఠకీమని చెప్పాడా కుర్రాడు.

'దుర్గ'—వాట్ ఎనైస్ నేమ్' అని పదిసార్లనుకున్నాడు మూర్తి. యింతలో 'మా అన్నయ్య' అంటూ కుర్రాడు వీధిలోకి పరుగెత్తాడు.

'పర్పూ... ఏం ప్పేరా?...వెరీ నైస్' అన్నాడు హుషారుగా మూర్తి.

'ఎవర్ది ...నాపేరేనా? నేన్నిన్ననే చెప్పాగా? 'పర్పూ' అనిపిలిస్తే చాలా ముద్దుగా వుంటుందని' అన్నాడు నరసింహం.

'ఒరేయ్ ... నోరుమూసుకో బాగున్నది నీ వెధవపేరుకాదు.

'దుర్గ' పేరు చాలా నైస్‌గావుంది'

'అదా వాయవా!... 'దుర్గ' అవేకాదు. ఆ అమ్మాయిపేరు' మెబ్బంక్కీ 'అమవ్నా బాగానే వుంటుంది. లిహా జబ్బు లక్షణమే అంత.'

'సింహం...యివ్వాళనుంచి మన ప్రోగ్రాం రాసుకో...అయిదు గంటలకు కాలేజీనుంచి రావటం...అయిదున్నర వరకూ డ్రెసప్. అయిదున్నర దగ్గర్నుంచి కనీసం ఎనిమిదింటి దాకానయినా వంతెనమీద బీటు. యివ్వాళనుంచి ఫస్టుషోస్ కేన్సిల్. అన్నీ సెకండ్షోలే. దీన్ని బట్టి నీ ప్రోగ్రాం ఎడ్జస్టుచేసుకో' అని బ్రష్ తీసుకుని వాకిట్లోకి పోయాడు మూర్తి.

యిలా రోజూ నియమం తప్పకుండా డాబామీదకు ఆ అమ్మాయి, వంతెనమీదకు మూర్తి తప్పకుండా వచ్చేవాళ్ళు. దూరాన్నుంచే ఎన్నో డ్యూయెట్లు పాడేవాళ్ళు... నెలలు గడిచాయ్. డాబాప్రక్క ఖాళీలో వేసిన అరటిచెట్లూ, కొబ్బరిచెట్లూ, యితర పూలమొక్కలూ పెరిగి పెద్దవయినయ్. వంతెనమీద నించి యింట్లో హాలు కన్పించటంలేదు ... అయినా అయిదున్నరయేసరికి అమ్మాయిడాబామీద, అంతకుముందే వంతెనమీద మూర్తి...


చివరికోసారి విసుగెత్తి నరసింహం అన్నాడు:


'ఒరేయ్...ఎన్నాళ్ళురా యీకాలక్షేపం? వంతెనమీదనుంచీ పోజులు కొడ్తావ్. ఆ అమ్మాయిదగ్గరగా పోతుంటె మాట్లాడవ్. నీ వుద్దేశ్యం ఏవిటి? ... అసలా అమ్మాయిని ప్రేమిస్తున్నావా?'

'సింహం! అన్నీ తెలిసిన నువ్వే అట్లా అంటే ఎలా? 'దుర్గ'ని నేను ఎంత 'యిది'గా ప్రేమిస్తున్నాను. బూట్లెట్లా అరిగినయ్యో చూడు యీ వంతెనమీద తిరిగి తిరిగి'

'అయితే ఆ అమ్మాయితో మాట్లాడవేం?'

'వచ్చినచిక్కే అక్కడ కద్రుట్రా. ఎట్లా మాట్లాడేది? కాలేజీలో మాట్లాడితే ప్రక్కవాళ్ళేమనుకుంటారోనని భయం. మన లొకాలిటీలో మాట్లాడ్దామంటె ఇక్కడంతా తెలుసున్నవాళ్ళు. పోనీ సినిమా కెళ్ళేటప్పుడు మాట్లాడ్దామంటె ఆ అమ్మా యొక్కర్తే వెళ్ళదు... ప్రక్కన ఫామిలీ, సైంధవుడూ అంతా వుంటారూ ఏంచచ్చేది...క్రిందటాడివ కనకదుర్గకొండ మీదికి దుర్గకూడా వచ్చింది. ఏం లాభం కి,


'మినా' డీజల్ ఇంజన్
6 H.P. 650 R.P.M.
ఉత్పత్తిదారులు :—
శ్రీ తిరుమల ఇంజనీరింగ్ వర్క్సు.
191, శివాజీ ఉద్యమ నగర్,
కొల్హాపూర్, (మహారాష్ట్ర)
ఆంధ్రప్రదేశ్‌లో జిల్లావారిఏజెంట్లుకావాలి

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్

ప్రపంచ ప్రఖ్యాత 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ (జపాన్ మాడల్) 'SONEO' ట్రాన్సిస్టర్ ఇండియాలోకూడా నెలకు రు.10/- వంతున చెల్లించి పొందగలరు. ప్రతి గ్రామము, పట్టణానికి పంపగలము.
వివరములకు:
SONEO INDIA
P. B. 1142, (WAP) Delhi—6.

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5-50.
(1) కొక్కోకశాస్త్రం (2) మహాగాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS,
(WAT-7) Beat No. 13, Aligarh.


# ఆ అమ్మాయి

మళ్ళీ ప్రక్కన ఫామిలీ అంతా వుంది. ఏం చేసేది?'

'అయితే వో పన్చెయ్యి. అటునుంచి కాక పోతే యిటునుంచి నరుక్కురమ్మన్నారు. డైరెక్టుగా నువ్వు వాళ్ళ ఫామిలీతోనే కాంటాక్టు పెట్టుకో. నువ్వు దర్జాగా పోతూ వుండొచ్చు. ఎట్లావుంది అయిడియా' అన్నాడు నరసింహం.

'అయిడియా మంచిదే, కాని ఎట్లా పెడదాం అంటావ్?'

'చెపుతానుండు' అని నరసింహం...

'ఇలా చెయ్యి... రేపొద్దున్న గవర్నరుపేట సెంటరుకెళ్ళి ఓ పూల్దండకొను. డబ్బుంటే ఓ పంచెల చాపుకూడా కొను. యింకేమైనా కొనొచ్చు నీ ఓపికకొద్దీ. అవన్నీ తీసుకుని నరాసరి వాళ్ళింటికెళ్ళు. వాళ్ళ ఫాదరు బయటే కూర్చుంటాడు ఏ పేపరో చూస్తూ. అమాంతం ఆ దండ, బట్టలు ఆయనమెళ్లో వెయ్యి ఓ నమస్కారం పెట్టు. 'ఏవిటిదంతా?' అంటాడు. కొంచెం దగ్గరగా కూడా అవొచ్చును. దైవం అనుకూలించకపోతే కసురుకోవచ్చు కూడా. భయపడ కూడదు. 'మీరు మా బజారుకు రావటం మా అదృష్టం' అను. మీ రొచ్చాక యీ బజారు కళకళ్లాడ్తోంది అను. మీ అమ్మాయి యిక్కడ కొచ్చాక యీ బజార్లో లైట్లక్కర్లేదని బెజవాడ మున్సిపాలిటీవాళ్ళు తీర్మానించారను. ఆ చివరి ఎలక్ట్రిక్ పోల్‌కి బల్బు మాడి పోతే నువ్వు బల్బు వెయ్యమని చెపుతానికెడితే 'వెయ్యనుగాక వెయ్యం' అన్నారు మున్సిపాలిటీ వాళ్ళని చెప్పు... యిలా యింకెన్నయినా అను' అన్నాడు.

'ఒరేయ్, అవొచ్చుగానీ ... వాళ్ళొచ్చి ఆర్నెల్లు దాటింది. యిపుడేవిటి వరా మర్శింపు?' సందేహించాడు మూర్తి.

'పాయింటే ... టెక్నికల్ డిఫికల్టీనే' ఆలోచనలో పడ్డాడు నరసింహం. మూర్తి జేబులోంచి రూపాయి తీసుకుని జేబులో పెట్టుకున్నాడు. అయిడియా వచ్చింది.

'యీ ప్లాను బెస్టు. వాళ్ళ యిల్లు పెద్దదేగా. అందుకని యీ రోజే బయల్దేరి వెళ్ళిపో. అద్దె కొచ్చానని చెప్పు. స్టూడెంట్లని అపోహ పడొద్దను. కాండక్టు సర్టిఫికెట్లు బోల్డున్నయ్యన్చెప్పు: మీ కాలేజీలోని 'గజ్జెలగుర్రం' నిన్ను 'అమాయకా' అని రోజూకు వందసార్లు పిలుస్తుందని చెప్పు. యిలానే బిరుదులు చాలామంది ఆడపిల్లలు యిచ్చారన్చెప్పు...'

'నీ బొంద... మొదట్లోదు అపుడే నుంచి దాలోచన. వాళ్ళింటికి 'టులెట్' బోర్డు లేదు. అది తెల్సుకుని మాట్లాడు'.

'యింత లోకజ్ఞానం లేదేరా నీకు. ఖాళీ బున్న ప్రతి యింటిముందు 'టు లె ట్' బోర్డు వుంటోందా? ఖాళీ వుందో లేదో కనుక్కోవటం రూం కావల్సిన మన కర్తవ్యం.'

'మేం బోర్డు కట్టలేదు. నువ్వెందుకొచ్చావ్' అంటే ముసలాయన?' 'సందేహం వెలిబుచ్చాడు మూర్తి.'

'ప్రతిదానికీ యిలా ఆలోచిస్తే లాభం లేదు. అక్కడ బోర్డు లేకపోవటమే కాదు; వాళ్ళకి అద్దెకివ్వాలన్న అయిడియా లేక పోయినా నువ్వు పుట్టించాలి. నువ్విచ్చే ముప్ఫయ్‌రూపాయలు ఎందుకైనా వస్తయ్యని చెప్పు. మా స్నేహితుడికి...అంటే వాడు... దీర్ఘ వాయిదాలమీద అప్పిస్తానికైనా పని కొస్తుందన్చెప్పు...

'పోరా, బోర్డులేందే ఎలాగయినా వెళ్ళటం కష్టం. బాగుండదు'.

'అయితే ఓపన్చెయ్యి. ఇవాళే 'టులెట్' అని ఓ బోర్డురాయి. అర్ధరాత్రి వాళ్ళ గేటుకి కట్టి రేపొద్దున 'అద్దెకొచ్చా' నంటూ వెళ్ళు.'

'నీ వన్నీ వెధవ సలహాలే. అర్ధరాత్రి అది కట్టుంటే 'దొంగ' అని పట్టుకుంటే రేపొద్దున తలెత్తుకు తిరగాలా?'

'అన్నిటికీ అడ్డంకులు చెపితే ఏపని జరిగినట్లే... యింతమాత్రం ధైర్యంలేని వెధవ్వి ప్రేమించటం ఎందుకూ?' ఎత్తి పొడిచాడు నరసింహం.

'సింహం, ఈ సలహా యిస్తానికేనా నా జేబులోంచి నాలుగు రూపాయలీసుకుని నీ జేబులో వేసుకున్నావ్?'

'ఒరేయ్ మూర్తీ! నాకే అయిడియానే వచ్చింది. నువ్వు రేపే వెళ్ళి 'రూం' కావా లను...ఓ రూపాయి యిటివ్వు చెపుతాను'.

'యిందాకట్నుంచి తీసుకున్నవి చాల వట్రా'

'అవి రూపాయి కాగితాలోయ్. ఇపుడు

రూపాయిబిళ్ల కావాలి. టాస్ వేద్దాం. రూపాయి వెళ్లమంటె వెడుదువుగాని...లేక పోతే లేదు'... టాస్ వేశాడు. రూపాయి వెళ్లొద్దంది. నరసింహం కొంచెం విచారించి రూపాయిబిళ్ల జేబులో వేసుకుని బోల్డు సంతోషించాడు. వెళ్లటం తప్పినందుకు సంతోషించి, రూపాయి నరసింహం దగ్గరికి వెళ్లిపోయినందుకు కొంచెం విచారించాడు మూర్తి ... రూపాయిబిళ్ల జేబులో పడంగానే నరసింహానికింకో అయిడియా వచ్చింది.

'మూర్తీ...అయిడియా ... మన ఎసోసియేషన్‌కు మెంబర్లు కావద్దూ ... మనం రేపు స్థాపిద్దామనుకుంటున్న... స్థాపించాలని యిప్పుడే అయిడియా వచ్చిందిలే. అయినా ఎప్పటినుంచో అనుకుంటున్నట్టు లెక్క...బజారుకి పద అంతా చెపుతాను' అంటూ మూర్తిని బజారుకి లాక్కెళ్లాడు నరసింహం.

* * *

ప్రొద్దున ఎనిమిది గంటలయ్యింది ...


మూర్తి, నరసింహం ఆ యింటిముందు అటూ యిటూ తిరిగారు. గేటుదాకా వచ్చే వరకూ ఓ. కె. అన్న 'మైండు' గేటు ముందుకు రాగానే 'స్టాప్' అనటంతో మూర్తి త్వరాగా యిల్లుదాటి వెళ్లిపోయేవాడు. నరసింహాకూడా కోపం గా వెంట వెళ్లేవాడు. నాలుగు సార్లిలా అయింతర్వాత నరసింహం కసురుకున్నాడు :

'వరేయ్, ఫూల్, యింకో మాటిల్లా తిరిగిపోయావంటే యిహాస్నివెంట రాను తెలుసా' అన్నాడు.


'ఏం చెయ్యనురా ... కాళ్లు వణుకుతున్నయ్. తీరా అందాకా వెడితే మాటొస్తుందో రాదో.'

'నీ బొంద...పద యీమాటు'...లాక్కెడుతున్నాడు నరసింహం.

'ఒరేయ్, కాస్సేపాగు. గొంతారిపోతూంది.కాస్త సోడా తాగుదాం' అన్నాడు మూర్తి ... యిద్దరూ ప్రక్కనే వున్న కిళ్లీషాపులో సోడా తాగారు ... మూర్తి బుజాలమీద చెయ్యివేసినట్లు వేసి చొక్కా గట్టిగా పట్టుకుని ముందుకు తోసుకుపోయాడు నరసింహం. గేటుదాటి వరండాలోకి వెళ్లారు... వరండాలో మునలాయన పేపర్లో తల దూర్చి కూర్చున్నాడు.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాల్
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరముండదు !
DOI-337 TEL

చేతి గడియారం
రు 6/-లకు మాత్రమే

5 జ్యూయల్స్‌గల చేతి గడియారం, 5 యేండ్ల గ్యారంటీతో రు. 6/-లకే మా వెయిన్ పద్ధతి స్కీము ద్వారా పొందండి. పోస్టేజి రు 1.15 అదనం.
షరా : మా హనిమూన్ సెంట్ వ్యాపారాభివృద్ధికై యీ స్కీము ప్రవేశపెట్టబడింది. ఇష్టంలేనివారికి డబ్బు వాపసు చేయబడును.
SWISS WATCH TRADING Co.
P B. 87 (APT) Jullundur City

1969 లో మీ అదృష్టము
మీరు ఒక పోస్టు కార్డుమీద యే పుష్పము పేరునైనా వ్రాసి, మీ అడ్రను తెలుపండి. మేము మీకు రాబోవు సంవత్సరంలో జరుగు ముఖ్య సంఘటనల అనగా వ్యాపారంలో లాభనష్టాలు, సర్వీసులో ప్రమోషన్‌కు ట్రాన్సుఫరు, పిల్ల జననం, వివాహం సుఖ సంతోషాలు

మరియు చెడు నక్షత్రాలకు శాంతి చేసుకొను విధానములు రు. 1-25 లకే పంపెదము. పోస్టేజి అదనం ఒకదఫా చూచి తృప్తిచెందగలరు.
PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (MAP)
P. B. 86. JULLUNDUR CITY.

# ఆ అమ్మాయి

యిద్దరూ ఓ నిమిషంసేపు నిలబడ్డారు. ముసలాయన తల పైకెత్తలేదు. తమ ఉనికిని తెలియచేసేందుకు గాను దగ్గాడు నరసింహం. అయినా ఆయన్లో చలనం లేదు. నిద్రగాని పోవటం లేదుగదా అని అనుమానపడ్డారు...కాస్సేపాగి 'గుడ్‌మార్నింగ్ సర్' అన్నాడు గట్టిగా. ముసలాయన వీళ్ల వంక కాస్సేపుచూసి 'ఆగ'మని చేత్తో సంజ్ఞచేసి మళ్లీ పేపర్లో మునిగిపోయాడు.'

'యిదేఁవిటిరా' అనుకున్నారిద్దరూ... కొంతసేపటికి ముసలాయన పేపరు మడిచాడు. కళ్లజోడుకూడా తీసి ముడిచాడు. వీళ్లిద్దరివంకా 'మీ రెవరన్నట్లు' చూశాడు. నరసింహం మొదలెట్టాడు.

'సార్, నాపేరు నరసింహం. నిన్ననే ఓ యింటర్వ్యూ కెళ్లాను. రేపో వుద్యోగం రావచ్చు. రాకపోయినా ఎల్లుండింకో యింటర్వ్యూ వచ్చేస్తుంది లెండి. యిహ పోతే వీడు మా ఫ్రెండు మూర్తి; బి. కాం. చదువుతున్నాడు...'

స్టోరీలో నరసింహం హీరో అయిపోతాడేమోనని మూర్తి భయపడ్డాడు. వెంటనే నేనూ వున్నా అన్నట్లు—

'మీ సహాయం కావల్సివచ్చాం' అన్నాడు మూర్తి. ఆయన కాస్సేపు వీళ్లవంక చూశాడు...కాస్సేపాగి—

'ఎక్స్యూజ్ మీ, యిపుడు మీకేం సహాయం చెయ్యలేను. ఫస్టు తర్వాత కన్పించండి' అన్నాడు. మూర్తికి అవమానం వేసింది. నరసింహం నవ్వుకున్నాడు. నరసింహం యిలాంటివాటికి అవమానింపబడ్డట్లు 'ఫీల్'వ్వటం ఎపుడోనే మానేశాడు. నవ్వుకుని మళ్లీ అందుకున్నాడు.

'మేం చెప్పేది సరిగా అర్థం చేసుకోండి...మేం డబ్బుకోసం రాలేదు. అసలు మాకు డబ్బుతో పన్లేదు. మా మూర్తికి డబ్బు యిబ్బందంటె ఏఁవిటో తెలియదు. వాడున్నంతవరకూ నాకూ ఏం బెంగలేదు... నేను పంపే అప్లికేషన్ల డబ్బు దగ్గర్నుంచి, యింటర్వ్యూ ఖర్చుల్దాకా మా మూర్తే పెడ్తాడండీ...మా మూర్తి ఎంత గొప్పవాడంటె— 'ఒరేయ్ సింహం! ఈ అప్లికేషను రిజిస్టర్డు పోస్టులోనే పంపురా' అంటూ అర్థంలేని ఉద్యోగాలకి కూడా అంతడబ్బు ఖర్చుపెడ్తాడండి...కాని యిప్పుడు మేం ఎందుకొచ్చామంటె — 'జెంటిల్‌మెన్ రిక్రియేషన్ ఎసోసియేషన్' అని మేమొక ఎసోసియేషన్ స్థాపించాం. దాంట్లో మీరు మెంబర్‌షిప్ తీసుకుంటారేమోనని అడగటాని కొచ్చాం.'

'మీ ఎసోసియేషన్ ఆశయా లేఁవిటి... ఆసియాలో యిలాంటి ఎసోసియేషన్లు రోజుకొకటి బయల్దేర్తున్నయ్ !' అన్నాడు ముసలాయన. మూర్తి దగ్గాడు. గొంతు సవరించుకుని మొదలెటాడు. సమాధానం ఆలోచించి, 'రిహార్సల్సు' వేయించిందే అయినా ఎక్కడేం తగలెడ్తాడోనని అగ్నిమాపకదళంలా కాచుక్కూర్చున్నాడు నరసింహం.

'ఈ రోజుల్లో చూశారూ ! మనిషి ఫిజికల్‌గా పెరగలేకపోతున్నాడు. 'మోరల్'గా పెరుగుతున్నాడా అన్నదట్లా అవతలవుంచండి. ఇహ ఈ యువతల్నుంచి చూస్తే ఈ రేడియో యాక్టివిటీ, ఈ రేషను బియ్యం...వీటన్నిటితో ఏం పెరుగుతాడు చెప్పండి. అందుకని మా ఎసోసియేషన్ ఈ లొకాలిటీలోవున్న వాళ్లందరికీ ఆటలు — అంటె వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్...యివన్నీ ఏర్పాటుచేస్తుంది. మీలాంటి పెద్దవారికి చెస్‌గానీ, కేరమ్సు గానీ ఏర్పాటుచేస్తాం...'

'వాడ్డూ యూ మీన్?' అంటూ కుర్చీలోంచి అమాంతం లేచాడు ముసలాయన. 'నేను ఫస్టుక్లాసు క్రికెట్ ప్లేయర్ని. నా చిన్నతనంలో ప్రెసిడెన్సీ ఫస్టు. ఇప్పటికీ ఆశక్తి కొద్దిగా కూడా తగ్గలేదు. కాకపోతే ఆసక్తి తగ్గింది...అంతే.'

మూర్తి 'నీవేతప్పు...' అనే పోజులో నరసింహంవంక చూశాడు. ముసలాయన యిలాంటి 'కథాకళి' చేస్తాడని యిద్దర్లో ఎవ్వరూ వూహించలేదు. నరసింహం మొదలెట్టాడు.

(ముగింపు వైవారం)

పెద్ద కథ

# ఆ అమ్మాయి



వేళ్లపల్లి
వెంకట లక్ష్మీనారాయణ శర్మ

(గత సంచిక తరువాయి)

అయ్యా, తమరు వేరే అర్థం చేసుకున్నారు. మమ్మల్ని అపార్థం చేసుకోకండి. అసలు మీ రాడినట్లెవరాడ్తారు? అట్లా గన్నానని యిక్కడాడొద్దు. యింత సేపూ ఆడింది చాలు. ఈ రెండు క్షణాల్లో మీలో తొంభయిమంది పటౌడీలు, అరవై మంది జయసింహాలు కనిపించారు కదుటండీ; అందుకే మిమ్మల్ని మా క్రికెట్ కెప్టెన్‌గా ముందే నిర్ణయించుకున్నాం. మా యంగ్ మెంబర్సుకు మీరే గైడు. మావాడు పైన చెప్పిన మాటలన్నీ మీలాటివాళ్లకనేగాని మీకని కాదు. మీ రన్యథా భావించకూడదు. మీ గొప్ప తెలియనివాళ్లమయితే అంటాంకానీ తెలుసున్న మేం ఎట్లా అంటాం చెప్పండి ... అదీగాక మీ గురించి ఎప్పుడూ మావా (వో) నరుడు చెప్తూనే వుంటాడు...'

'వానరు డెవరు ? మీ పక్క నున్నాయనా ?' అన్నాడు ముసలాయన.

నరసింహం నవ్వుకుని చెప్పటం మొదలెట్టాడు.

'...అబ్బే మా యింటాయన లెండి... ఎప్పుడూ మీ జపంవే చేస్తూ వుంటాడు ... 'ఆహా...రామనాథంగారు ఏం స్పోర్సు మన్' అంటూంటాడు ఆ కామినేని ఈశ్వర్రావు గారికి వెయిట్ లిఫ్టింగు నేర్పింది కూడా మీరే నన్నట్లు గుర్తు ... మీ గురించి యింత వినే మీ దగ్గర కొచ్చాం.'

ముసలాయన ముఖంలో వది హండ్రడ్ కాండిల్సు బల్బులు వెలిగినయ్. మీసాల మధ్య కాస్సేపు డాన్సు చేయించాడు నవ్వుని. డానవ్వంగానే మొదలెట్టాడు.

'అయితే యిపుడే మీరు యీ అసోసియేషన్ స్థాపించటానికి కారణంఏవిటి ?' ... యీ ప్రశ్న వస్తుందని యిద్దర్లో ఎవ్వరూ అనుకోలేదు...

'అయ్యా మీరు పుట్టేటప్పటికి మేం పుట్టలేదు. అట్లా పుట్టినట్లయితే మీరు బాగా ఆడే రోజుల్లోనే స్థాపించి వుండేవాళ్లం ... అసలివన్నీ జరిగితే ఈ ఎసోసియేషన్ పెట్టాల్సిన గతెందుకు ...' అనుకున్నాడు నరసింహం...మూర్తికి హఠాత్తుగా మొన్నటి ఎన్నికలలో ఓ ప్రతిపక్ష నాయకుడు చెప్పిన ఉపన్యాసం గుర్తుకొచ్చింది. నాయకుడు ప్రభుత్వం ఏమీ చెయ్యలేక పోతున్నదని ప్రభుత్వాన్ని దుయ్యబడుతున్నాడు. అలా దుయ్యబడుతూ ఒక చోట యిలా అన్నాడు.

'మన పిల్లలు కడుపునిండా తినటానికి తిండి, కట్టుకుంటానికి గుడ్డ, ఉంటానికి యిల్లు, ఆడుకోటానికి ప్లేగ్రౌండ్సు ఏర్పరచలేని ప్రభుత్వం ఎందుకు ? మరి ఆ ఫలానా దేశాన్ని చూడండి...' అనంగానే చప్పట్లమోత ఎక్కువైంది. మూర్తికా పాయింటప్పుడు నచ్చకపోయినా యిప్పుడిక్కడ వాడుకో వచ్చనుకున్నాడు. యిది నరసింహం సహాయం లేకుండా తను స్వంతంగా చెప్పే జవాబు. అందుకని మరీ సంతోష పడ్డాడు. దాంతో లావెక్కాడు. గుండీ విప్పదీసి కాలరు పైకి నెట్టుకున్నాడు. యివన్నీ ఒక్క క్షణంలో చేసి మూర్తి చెప్పటం మొదలెట్టాడు.

'అయ్యా, మాంఛిప్రశ్న వేశారు ... నేను య్యా మాంఛి ప్రశ్న వేశారు. 'మాంఛి ప్రశ్న వేశారని' రెండుసార్లన్నాను అది గుర్తుంచుకోండి. యింతవరకూ విచారంలో మాత్రమే డయలాగుని లాగి రెండుసార్లంటం తెలుగుసినిమా సాంప్రదాయం. అందుకని నేను విచారంగా అన్నాననుకోకండి. సంతోషంలో కూడా రెండుసార్లు ఒకే డయలాగునన్చొచ్చు. అందుకే నేను రెండుసార్లన్నాను ... అసలు యీ ఎసోసియేషన్ను మేము ఎప్పుడైతే రెండో ప్రణాళికలో 'యింటింటికో క్రికెట్టు బాట్' అనే స్కీము పెట్టినపుడే స్థాపిద్దాం అను

కున్నాం...కానీ తొందరపడటం మన స్వభావం కాదుకదండీ...మన ఫారిన్ పాలసీ నిండా యిలాంటి తొందరపడక పోవటాలు చాలా కన్పిస్తయ్యండి ...' అని 'మీకు నవ్వొచ్చిందాండి' అన్నట్టు ముసలాయి నొంక చూసి నవ్వాడు మూర్తి. భావగర్భితంగా నవ్వాననుకున్నాడు. రామనాథంగారు ఏదో గ్రహించినట్లు తలవూపాడు. 'ఓహో' అన్నారు మళ్లీ. ఎందుకో ననుకున్నారు మిత్రద్వయం. యిందుక్కాదులే అని సరిపెట్టుకున్నారు. మూర్తి కొనసాగించాడు.

'సరే. మూడో ప్రణాళిక బయటకు రాంగానే ప్రతిపేజీ వెదికాం. కానీ అలాటి స్కీము ఎక్కడా కనిపించలేదు ... సరే నాలుగో ప్రణాళిక సంగతిదీ అని ఎవ్వరూ చెప్పటంలేదు... అందుకని ప్రభుత్వంమీద ఆధారపడితే లాభంలేదని రుజువు చెయ్యటానికి ఈ ఎసోసియేషన్ స్థాపించదల్చుకున్నాం' అంటూ వుపన్యాసం పూర్తిచేశాడు మూర్తి. నాయకుడిమాదిరే పొడి దగ్గు దగ్గాడు. అంటీ అంటకుండా చేతి వ్రేళ్లతో అలల్లాగా తలమీద దువ్వుకున్నాడు. జేబు రుమాలుతో ముఖం అద్దుకున్నాడు...మూర్తి వుపన్యాసం ఆపి చాలా సేపయింది. ముసలాయన మాట్లాళ్లేదు ...కొంచెం సేపటికి—

'యిదన్నమాట మీ ఎసోసియేషన్ ఆశయం...ప్చ్ ... యీ రోజుల్లో గవర్నమెంటుని తిట్టటం, దానికి వ్యతిరేకంగా పన్చెయ్యటం గొప్ప పనులయ్యాయి ...' అన్నాడు. యిద్దరూ హడలిపోయారు.

'అయ్యా! తమరు పొరబడుతున్నారు. అసలు మా వుద్దేశ్యం ...' అంటూ కంగారుగా చెప్పబోయారు.

'చెప్పారుగా...ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తారన్నమాట. ఎక్స్యూజ్ మీ ... నేను గవర్నమెంటాఫీసర్ని. ఐ డోన్ట్ జాయిన్ యువర్ ఎసోసియేషన్' అని కుర్చీలోంచి లేచాడు రామనాథంగారు. యిద్దరికీ కూడా లేవక తప్పిందికాదు ఆయన లోపలికి వెళ్లిపోయాడు. మూర్తిని రోడ్డుమీదికి లాక్కొచ్చాడు నరసింహం.

'ఒరేయ్ మూర్తీ! చక్కగా ఆకాల్వలో కెళ్లి దూకు. ఏం తెగులొచ్చిందని ప్రభుత్వాన్నట్లా దుయ్యబట్టావ్.'

'గవర్నమెంటుని తిట్టాలనితిట్టాన్రా. ఏదో నోటికొచ్చింది, బావుంది అనుకుని అనేశాను...ప్చ్...ప్లానంతా కొలాప్సు. ఆ అమ్మాయికూడా విన్నట్లుంది. ఏమనుకుంటుందో...ఛస్తారా...యింకా బ్రతకటం దేనికి'

'ముందే చెప్పానుగా... ఆవనే నయం... చావు' ప్రోత్సాహం యిచ్చాడు నరసింహం.

'యిదేట్రా నీ సలహా?'

'ఆ...యిదే. యిట్లాచేస్తే నువ్వు ముసలాడిమీద ప్రతీకారం కూడా తీర్చుకోవచ్చు హాయిగా చచ్చి దయ్యమై పట్టు. యింకో లాభంకూడా వుంది. దయ్యమైతే హాయిగా ఎవరికంటాపడకుండా వాళ్లింటికెళ్లొచ్చు. నా సహాయంకూడా అక్కర్లేదు. అందుకని హాయిగా చావు...చావు'

'హాస్యానికిదేట్రా సమయం...'అంటూ వాపోయాడు మూర్తి.

'ఔన్రోయ్...సమయానికి గుర్తుచేశావ్. వెధవ హాస్యానికి యిదా సమయం. యివాళ లీలామహల్లో మార్నింగ్‌షో వుంది. పోతా' నన్నాడు నరసింహం. అని మూర్తి భుజం తట్టాడు.

'లేవురా' అన్నాడు మూర్తి విసుగ్గా.

'నువ్వేం బాధపడకురా అబ్బీ! సినిమాకు వెళ్లొచ్చి నేనో ప్లాను వేస్తాగా చూద్దువుగాని' అని మళ్లీ తట్టాడు మూర్తి భుజం.

'అబ్బే, లాభం లేదురా. రూపాయికూడా లేదు' అన్నాడు మూర్తి. నరసింహం ఏమీ మాట్లాడకుండా భుజం తట్టితే 'అబ్బీ, ఓ రెండియ్యి' అని అర్థం పరామర్సిస్తూ తట్టితే 'పోన్లే ఓ రూపాయివ్వు ఎట్లాగోట్లా సర్దుకుంటాను ఏం చేస్తాం' అని అర్థం. రూపాయికూడా లేదన్నా నరసింహం బయల్దేరి వెళ్లిపోయాడు... మూర్తి రూంకు చేరుకున్నాడు.

కాస్సేపటికి యింటివా (వా) నరుడు వచ్చాడు. ఆయన పేరు ఆంజనేయులు.

'ఏంవయ్యా మూర్తీ! నేను మా వాళ్లింటికి వూళ్లోకి వెడుతున్నాను. సాయంకాలానికిగాని రాను. నువ్వో చిన్నపని చేసిపెడ్తావ్...ఆ అరుగుమీద గులాబీమొక్క వుంచాను. నువ్వివాళ రూంలోనే వుంటావుగా... రామనాథంగారి పిల్లలు...అంటె ఆ కొత్తడాబా పిల్లలొస్తే యిచ్చెయ్... పాపం చాలారోజులయిందా గులాబీమొక్క అడిగి' అన్నాడు.

మూర్తి 'సరేనండి' అనగానే వెళ్లిపోయాడాయన. పిల్లలు అంటె ఎవరొస్తారో ననుకుంటూ ఆలోచిస్తున్నాడు మూర్తి. 'వాళ్ల దుర్గ కానీరాకూడదూ' అనుకున్నాడు. 'యిదేం సినిమాకాదుగా, అని మళ్లీ అనుకున్నాడు. దుర్గనుకనుక రప్పిస్తే కనక దుర్గకి కొబ్బరికాయ కొడతానని మొక్కుకున్నాడు... పన్నెండు గంటలయ్యింది... హోటలుకికూడ వెళ్లలేదు.

'ఆంజనేయులు గారున్నారండీ' అని బయటనుంచి వినిపించగానే కోకిల పాడినట్లనిపించింది మూర్తికి. మూర్తి బయటకొచ్చాడు. వరండాలో దుర్గ యింకో పదేళ్లకుర్రాడు నిలబడున్నారు:

మీరు ఆంజనేయులుగారి కోసం వచ్చారండీ?...' అన్నాడు మూర్తి.

'లేకపోతే ఎందుకడుగుతామండీ ఆయన్ని గురించి' అంది.

'గడుసు పిల్ల, జాగ్రత్త' అన్నాడు లోపలిమూర్తి.

'నువ్వూరుకోరా అసలే బెదిరిచస్తుంటె యింకా అదరగొడ్తావ్' అని అనుకుని, పైకి—

'ఆయన లేరు...మీరు లోపలికి రావచ్చు' అన్నాడు.

'అక్కర్లేదు...ఆయన్తో పనుండొచ్చాం లేరుగా...వెళ్లిపోతాం' అంది.

యిహ లాభం లేదనుకుని మూర్తి ధైర్యం తెచ్చుకుని—

'మీతో చెప్పమని నాకు కొన్ని విషయాలు ఆయన చెప్పాడు' అన్నాడు

'అలాగా' అని ఏంవిటన్నట్లు చూసింది.

'మీరేదో పూలచెట్లు కావాలన్నారుటగా అని దొడ్లో వున్నయ్ యివ్వమని చెప్పి వెళ్లాడు...దొడ్లోకిపోదాం రండి' అంటూ దారితీశాడు మూర్తి...ముగ్గురు నడుస్తున్నారు...ఆఅమ్మాయిని మాటల్లోకి దించుదాం అనుకునే వేళ్టికి మూర్తికి భయం వెయ్యటం మొదలెట్టింది...

'మీ పేరేంవిటండీ'...వెనకనించి వినిపించింది. మూర్తి ఆశ్చర్యపడి, కొంచెం సంతోషించాడు. 'ఏం చొరవ' అనుకుని 'నా పేరాండీ' అన్నాడు.

'మీ పేరేనండి! ... ప్రతిదానికి అలా గాభరా 'పడ్తారేం' అంది నవ్వుతూ.

# ఆ అమ్మాయి

'అబ్బే, 'గాభరా' ఎందుకండీ ?!... మూర్తండీ నాపేరు' అన్నాడు. లేదను కున్నా, అన్నా 'గాభరా' వస్తూనే వుంది.

'అది సరే,...ప్రొద్దున మాయింటి కొచ్చినప్పుడు అంత కంగారు తిన్నారేం' క్రిందిపెదవిని మునిపంటితో నొక్కుతూ—నవ్వుతూ అంది.

'భలేవారే మీరు...నేను...నేను కంగారేం పడ్డాను. పడాల్సిన అవసరం ఏముంది ? మెంబర్‌షిప్‌కోసం వచ్చాను. కావాల్సిన పని చెప్పటానికి కంగారెందుకు?' అన్నాడు మూర్తి.

'మీరు వచ్చింది మెంబరుషిప్‌కోసం కాదు కదూ ?' అంది నవ్వుతూ... ఆలోచించకుండా అయితే మూర్తి—

'ఎందుకు కాదూ ?' అనేవాడే. కానీ ఆ అమ్మాయి చొరవ తీసుకునేసరికి మెదడు కొంచెం ఆలోచించటం మొదలు పెట్టింది...

'ఎందు కొచ్చానో మీకు తెలుసా ?' అన్నాడు మూర్తి చెట్టు కానుకుంటూ.'

'తెలుసు...కానీ యిప్పుడు చెప్పను. తర్వాత చెప్తాను. యీ కాగితంలో వున్నట్టు చెయ్యండి' అంటూ వో కాగితం యిచ్చి వెళ్ళబోయింది.

'అన్నట్టు ... గులాబీమొక్క తీసుకు పోరూ' అంటూ పూలమొక్క చేతికందించాడు, సినిమాలో పువ్వు యిచ్చే హీరోలా.

'మీరిచ్చేది గులాబీమొక్క ... గులాబీ పువ్వుకాదు' అంది దుర్గ, పూలమొక్కకు అంత పోజెందుకన్నట్లు నవ్వుతూ. మూర్తి కూడా నవ్వుతూ 'మీకు గులాబీపువ్వు తగిన ప్రెజంటు కాదు' అన్నాడు...

'బై, బై' అంటూ వెళ్ళిపోయింది దుర్గ.

* * *

వారంరోజుల తర్వాత. ఆదివారం... నరసింహం, మూర్తి మాచవరం దిగువలో వున్న చిన్న మామిడితోటలోకి చేరుకున్నారు, యిద్దరూ మామిడి చెట్టు క్రింద, బెడ్‌షీటు తీసిపరచి, వాటర్‌కాన్, ఎయిర్‌బాగ్ క్రింద పెట్టుకుని పేకాట మొదలెట్టారు ... నరసింహం మధ్యలో ఎన్నోసార్లడిగాడు—

'ఏమిటిరా మూర్తీ ! ఎప్పుడూ లేంది యివ్వాళ 'పిక్నిక్' అంటూ లాక్కొచ్చావ్' అంటూ.

'ఆగరా...నీకే తెలుస్తుంది కాస్సేపట్లో...మనపాఠ్లేవిటనుకున్నావ్' అంటూ నవ్వాడు మూర్తి.

సాయంకాలం మూడు గంటలకు ఆతోట గేటుదగ్గర కారు హారన్ వినిపించింది. యిద్దరూ అటు చూశారు. దుర్గ, రామనాథంగారు, యిద్దరు కుర్రాళ్ళు కార్లో దిగారు.

'ఓరి ఐన్‌స్టీనూ ! నీకిదెట్లా తెల్సిందిరా' అన్నాడు నరసింహం ఆశ్చర్యపోతూ.

'ఉష్...అటు చూడకు. ఆటాడు' అన్నాడు మూర్తి.

వాళ్ళు వీళ్ళదగ్గరికి వచ్చి, యింకా పైకి వెళ్ళుతూవుంటె యిద్దరూ 'గుడ్ యీవెనింగ్ సార్' అన్నారు. రామనాథంగారు వీళ్ళవంక చూసి గుర్తుకు తెచ్చుకుని 'గుడ్‌యీవెనింగ్' అంటూ ముందుకు సాగిపోయారు బలగంతో.

'ప్లాన్ కొలాప్స్' అన్నాడు నీరసంగా నరసింహం.

'కొలాప్సూ లేదు, నీ బొందాలేదు; యింకోగంటలో 'పాతో' మంటూ వస్తాడు మనదగ్గరకి' అని నవ్వుతూ వాటర్‌కాన్ వంక చూశాడు మూర్తి. నరసింహానికి ఏమీ అర్థంకాలేదు. అయినా కొస్సేపన్నా మానేసి, కొస్సేను మార్కు మొహంతోనే ఆడటం మొదలెట్టాడు...

యిక తోటలో ఆమూల...రామనాథంగార్ని దుర్గ అడగటం మొదలెట్టింది — 'నాన్నగారూ, వాళ్ళెవరూ ? మీ ఆఫీసులో వాళ్ళా ?' అంటూ.


'ఎవరూ...ఆ కుర్రాళ్ళా ?...కాదమ్మా ...ఎపుడో మనింటికి ఏదో ఎసోసియేషన్లో చేరమంటూ వచ్చారు. అదీ పరిచయం... సరే చెస్‌బోర్డు తియ్యమ్మా...ఒరేయ్, మీ యిద్దరూ ఆమూలగా చెట్లూ చేమలూ ఎక్కకుండా ఆడుకోండి ! అంటూ ఆట మొదలుపెట్టారు. ఆటాడుతూ దుర్గ మూర్తి వాళ్ళున్నవైపు చూడటం గమనించాడాయన. 'కుర్ర సన్యాసులు' అనుకుంటూ నవ్వుకున్నాడు...

'అమ్మాయ్...నీరాజు ఆఖరు...షా' అన్నాడాయన. దుర్గ వులిక్కిపడి ఆటలోకి వచ్చింది...కుర్రాళ్ళిద్దరూ ఆకలేస్తోందంటూ వచ్చారు...నలుగురూ టిఫిన్ తింటున్నారు.

'మంచినీళ్ళు కావాల'న్నారు కుర్రాళ్ళు. చుట్టుపక్కల చూసి 'అరె, వాటర్‌కాన్ తీసుకురాలేదు' అంది దుర్గ.

'కార్లో వుందేమో ? ... డ్రైవర్ని పిలుద్దాం' అంటూ 'రంగస్వామీ' అంటూ కేకపెట్టాడు రామనాథంగారు...డ్రైవరు కార్లో చూసివచ్చి 'లేద'న్నాడు.

'అయ్యో, నేనసలు కార్లో పెట్టటం



మర్చిపోయాను. కుర్చీలోనే మర్చిపోయి వచ్చేశాం' అంది నెమ్మదిగా దుర్గ.

మంచినీళ్ళు లేవనేసరికి కుర్రాళ్ళకి దాహం యింకా ఎక్కువ అయ్యింది, 'మంచి నీళ్ళం'టూ గోలచెయ్యటం మొదలెట్టారు. సమయం కనిపెట్టిన మూర్తి లేచి గ్లాసులో నీళ్ళు పోసుకుని వాళ్ళకు కనిపించేలా త్రాగసాగాడు. దుర్గ అటు చూసి—

'నాన్నగారూ! వాళ్ళదగ్గిర మంచి నీళ్ళున్నయ్. యిస్తారేమో' అంది.

'తీసు కొస్తా'నంటూ బయల్దేరాడు రామనాధంగారు.

'మిష్టర్స్, మీ దగ్గర మంచినీళ్ళున్నయ్యా' అన్నాడు అతి వినయంగా.

'యస్ సర్, అన్నాడు' మూర్తి. 'మీకు కావాలా?' అన్నాడు మళ్ళీ.

'కావాలి, ముందు మా పిల్లలకి బాగా దాహం వేస్తుంది...టిఫిన్ తిన్నాక చూశాం ...తీరాచూస్తే మంచినీళ్ళు తేవటం మర్చిపోయాం.'

'అయ్యో...పాపం, వాళ్ళకి గొంతు పట్టేసిందేమో? తొందరగా తీసుకుపోవాం' అంటూ వాటర్‌బాగ్ తీసుకుని పరుగెత్తాడు—మూర్తి. ముసలాయనకంటె ముందే చేరుకున్నాడు...నలుగురూ మంచి నీళ్ళు త్రాగారు.

'థాంక్యూ మిస్టర్...' ముసలాయన ఆగాడు.

'నాపేరు మూర్తండీ' అన్నాడు మూర్తి.

'థాంక్యూ మిస్టర్ మూర్తీ! నిజంగా మీరు చాలా హెల్పు చేశారు.'

'అబ్బే, దాందేముందండీ' అన్నాడు అతి వినయంగా మూర్తి.

'వస్తానండీ' అంటూ బయల్దేరబోయాడు మూర్తి.

'ఎక్కడికి పోతావయ్యా...మీ ఫ్రెండుని కూడా పిలు యిక్కడికే. కాస్సేపుండిపోదాం' అన్నాడాయన.

నరసింహం కూడా చేరాడు యిక్కడికి. వీళ్ళిద్దర్నీ కూడా టిఫిను తీసుకోమని బలవంతం చేశాడాయన...

టిఫిన్ తిన్నతర్వాత నల్గురూ పేకాట మొదలెట్టారు...ఆటలో మూర్తీ, దుర్గ ఎందుకో నవ్వుకుంటున్నారు. ముసలాయన వాళ్ళవంకచూసి 'ఓహో' అని నవ్వుకున్నాడు. తర్వాత ఆవీ, యివీ, వాటిమధ్య మూర్తి తల్లిదండ్రుల్ని గురించి మాట్లాడి, మాటల్లో మాటగా నరసింహం గురించి కూడా అడిగాడు...చీకటి పడుతూండగా మూర్తీ, నరసింహం—

'మేం యిక వస్తామండీ' అన్నారు.


'మీరెక్కడయ్యా వుండేది? [illegible] దగ్గర్లోనా?' అన్నాడాయన.

'కాదండీ! మీ బజార్లోనే' అన్నారు మిత్రద్వయం.

'అలాగా ... అయితే యింకేం మన కార్లోనే పోదాం' అని.

'రంగస్వామీ! ఈ సామాన్లన్నీ కార్లో పెట్టు' అన్నాడు...

...'మిస్టర్ నరసింహం మనం యిలా



ముందు సీట్లో కూర్చుందాం రావోయ్' అని నరసింహాన్ని తీసుకుని ముందుసీట్లో కూర్చున్నాడు ముసలాయన. మూర్తి, కుర్రాళ్ళూ, దుర్గ వెనకాల కూర్చున్నారు...కారు ఏలూరురోడ్డువదిలి ప్రక్కకు తిరిగింది...కారు వంతెనమీదనుంచి పోతూండగా మెల్లగా అన్నాడు మూర్తి—

'ఇంకా ఎన్నాళ్ళు మనకీబీటు ఈ వంతెనమీద' అని.

'ఇహనించి యిక్కడకాదు. అక్కడే' అంటూ నవ్వుతూ డాబావైపు చూపించింది దుర్గ...కారు డాబాముందు ఆగింది.

* * *

కథంతా చదివి మేగజైనుని టేబిలు మీద పడేశాడు నరసింహం. లోపల్నుంచి స్నానం చేసి బనీను తొడుక్కుంటూ డ్రాయింగు రూంలో కొచ్చాడు శేఖర్ ... శేఖర్ భార్య లక్ష్మి వచ్చి టేబిలు మీద కాఫీ కప్పులుంచి లోపలి కెళ్ళింది.

'కాఫీ తీసుకోరా, సింహం!' అంటూ నరసింహం ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు శేఖర్.

రాజమండ్రిలో రైల్వేలో పనిచేస్తున్న నరసింహం శేఖర్ని చూసేందుగ్గాను బందరు వచ్చాడు. శేఖర్ బందరులో కామర్సు లెక్చెరర్‌గా పని చేస్తున్నాడు. తను పని చేసే కాలేజీ మేగజైనుకి శేఖర్ ఒక కథ వ్రాసి యిచ్చాడు. శేఖర్ స్నానం చేసేందుకి లోనికెళ్ళిన దగ్గర్నుంచి యింతవరకూ ఆ కథే చదువుతూ కూర్చున్నాడు నరసింహం.

# ఆ అమ్మాయి

కాఫీ కప్పు క్రిందపెడుతూ నరసింహం అన్నాడు: 'శేఖర్...మనం బెజవాడలో వున్న రోజుల్లో సంగతులు చాలా బాగా రాశావు.'

'ఆ మేగజైన్లో కథ చదివావా?' అన్నాడు శేఖర్.

'ఆ...నీ పేరు మార్చితే కనుక్కోలే ననుకున్నావా?... సరేకానీ చివరికా కథలో కొంత 'కథ' కూడా రాశావెందుకు? నువ్వా అమ్మాయిని ప్రేమించావని నాకు తెల్సు; ఆ అమ్మాయి క్కూడా తెల్సు. అట్లాగే ఆ అమ్మాయిని అలా రోజూ వంతెన మీద నుంచి చూడటం తప్ప ఎన్నడూ మాట్లాడ లేదని కూడా నాకూ తెల్సు; ఆ అమ్మాయికీ తెల్సు. అలా 'యినీషియేటివ్' తీసుకోనక పోవటం నీ తప్పని కూడా నాకు తెల్సు. ఏ ఆడపిల్లా కూడా ఆమె యిచ్చిన 'రెస్పాన్సు' కంటె ఎక్కువ యివ్వదు. తర్వాత ముందుకు పోవాల్సింది మగవాడు. ఆ పని నువ్వు చెయ్యలేదు. నువ్వు చెయ్యదల్చుకున్న వేళ్టికి ఆ అమ్మాయికి పెళ్ళి నిశ్చయం చేశారు. తర్వాత కొన్నాళ్ళకే ఆ అమ్మాయి మరొకరి సొత్తయింది. అలా జరిగిన నిజాన్ని నీ కథలో యింకో విధంగా చూపించావ్. నీ వుద్దేశ్యంలో ఆ అమ్మాయి నువ్వు కథలో రాసినట్టు చొరవ తీసుకోక పోవటం ఆమె తప్పు అనా?' అన్నాడు.

శేఖర్ భారంగా నిట్టూర్చాడు:

'నర్సూ! ఆమె తప్పని నేనటంలేదు. యిది నాలోని పిరికితనమే. నాకిప్పుడు ఆశ్చర్యం వేస్తోంది. 'ఆ రోజుల్లో ఆడవాళ్ళతో మాట్లాట్టానికంత బిడియం ఎందుకొచ్చేదా' అని. ఆమెతో యింకో తడవ కూడా మాట్లాడే అవకాశం వచ్చింది. అదెప్పుడంటె —ఆరేళ్ళ క్రితం నేను వాల్తేరులో ఎం.కాం చదివే రోజుల్లో. ఆ అమ్మాయి కాన్వొకేషను కొచ్చింది. అప్పుడూ అదే బిడియం. యిలా అంటె అందరూ నవ్వుతారు. కానీ నిజం యిదే. నీకూ తెల్సుగా.'

'నాకు తెలియకేం...కానీ మీ యిద్దరిదే నాకు ప్రపంచంలోకెల్లా విచిత్రమైన ప్రేమగా కనిపిస్తోంది. ప్రేమించుకున్నారు; కాని మాట్లాడుకోలేదు... యిది చాలా ఆశ్చర్యకరమైన విషయం.'

'అందుకే కథలో అట్లా వ్రాశాను. జీవితంలో నేను ఏదయితే కోరుకున్నానో దాన్ని సాధించటానికి సకాలంలో ప్రయత్నించలేక పోయాను. అది నా బలహీనత. దానికి జీవితాంతం బాధపడుతూనే వుంటాను. కానీ కథలోనన్నా యింకోవిధంగా — నేను కోరుకొన్న విధంగా — జరిగినట్లు వ్రాసి ఒక్కొక్కప్పుడు చూసుకుంటె కొంతైనా మనశ్శాంతి వుంటుంది... కానీ నా కోరికల్లా వక్కటె — ఎక్కడో ఒకచోట ఆ 'అమ్మాయి' అలా గులాబీలా నవ్వుతూనే వుండాలి. అలా వుంటూ వుంటుందనే నా వుద్దేశ్యం' అన్నాడు శేఖర్.

'యిప్పటికీ 'అమ్మాయి' అనే అంటున్నావ్‌గానీ పేరుతో వుదహరించవేం? ఆ రోజుల్లో ఆ 'అమ్మాయి' పేరు నీకు తెలియదని నాకు తెల్సు. తర్వాతనైనా తెల్సుకున్నావా?... లేకపోతే కథలో వ్రాసినట్లు 'ఆ అమ్మాయి' పేరు 'దుర్గే'నా?' అన్నాడు నరసింహం.

'కాదు...'ఆ అమ్మాయి' పేరు 'దుర్గ' కాదు. నాకిప్పటికీ అ 'అమ్మాయి' పేరేమిటో తెలియదు. రెండుమూడు సార్లు బెజవాడ కూడా వెళ్ళాను. కానీ యిప్పుడు వాళ్ళ వాళ్ళెవ్వరూ బెజవాడలో లేరు ... కథలో మాదిరి ఏ రైల్లోనో కల్సుకుంటామేమో తెలియదు. ఒకవేళ కలిసినా ఏమని పిలవాలి?...నాకామె పేరు కూడా తెలియదు' అంటూ కళ్ళు వ్రేళ్ళతో నొక్కుకుంటూ కుర్చీలో వెనక్కి వ్రాలాడు లెక్చెరర్ శేఖర్.

(అయిపోయింది)

